# వర్షం కారణంగా నేలకొరిగిన చెట్లు

**తూప్రాన్ మార్చ్ 16 సిరి న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ మండలంలో సోమవారం రోజు సాయంత్రం సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా తూప్రాన్ పట్టణంలోని సబ్ స్టేషన్ వద్ద భారీ వృక్షం కరెంటు వైర్లపైన విరిగిపడడంతో గంటన్నర పాటు కరెంటు ఇబ్బందులు ఎదుర్కొన్న పట్టణవాసులు మల్కాపూర్ ఆదర్శ గ్రామ శివారులో భారీ వృక్షం నేలకూలడంతో పెను ప్రమాదం తప్పిందని గుండ్రెడ్డిపల్లి నుండి మల్కాపూర్ వెళ్లే రహదారిపై ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ఆ సమయంలో అక్కడ ఎవరు రాకపోకలు సాగించకపోవడంతో ప్రమాదం తప్పిందని మల్కాపూర్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ గ్రామస్తులతో కలిసి ట్రాక్టర్ సహాయంతో చెట్టును రోడ్డు పై నుండి తొలగించారు

# పవిత్ర రంజాన్ సందర్భంగా మొగుదుంపల్లిలో ఇఫ్తార్ విందు



**మునిపల్లి, మార్చి 16 (సిరి న్యూస్):**

పవిత్ర రంజాన్ నెల సందర్భంగా మునిపల్లి మండల పరిధిలోని మొగుదుంపల్లి గ్రామంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మునిపల్లి మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు సాయంత్రం నమాజ్ అనంతరం ఇఫ్తార్ విందుతో ఉపవాసాన్ని విరమించారు.ఈ సందర్భంగా నాయకులు రంజాన్ పండుగ సౌహార్దం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందు ఐక్యతను ప్రతిబింబించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మునిపల్లి మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, రాంరెడ్డి పటేల్, కంకోల్ సర్పంచ్ నగేష్, మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులతో పాటు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల మార్చి 16 సిరి న్యూస్**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తుందని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం గుమ్మడిదల లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. రంజాన్ వేడుకలలో హిందు సోదరులు సైతం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుకోవడమే కాకుండా పండుగ సంతోషాలలో పాల్గొనడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాసం ద్వారా నియమం సహనం క్రమశిక్షణ పొందుతాయని అలాగే పేదల పట్ల కరుణాభవం మరింత బలపడుతుందని అన్నారు. అల్లా కృషితో సమాజంలో శాంతి సుఖసంతోషాలు ఆకాంక్షించా అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి , చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొలను బాల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి , వెంకట్రాంరెడ్డి, హుస్సేన్, తుపాకుల రాజు, శేఖర్ రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# విధేయత చాటడమే నమాజ్

## పవిత్ర రంజాన్ మాసం లో దీక్షలు...

- **రోజా ,తరావీహ్,ఫిత్రా , జకాత్ ప్రాముఖ్యత...**

**హత్నూర, మార్చి 16,(సిరి న్యూస్)**

ముస్లింలు ఆచరించాల్సిన ఐదు ప్రాథమిక నియమాల్లో నమాజ్ అతి ముఖ్యమైనది. పవిత్ర ఖురాన్ యొక్క 30 పారాల ప్రాధాన్య నీ అల్లా సూచించారు. చదివి దీని యొక్క ప్రాధాన్యాన్ని తప్పనిసరిగా ఆచరించాల్సిందిగా సూచించారు.ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ఆవిష్కృత మైన ఖురాన్ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ జీవితాలు గడిపేందుకు విధేయత చాటడానికే అల్లాహ్ నమాజ్,రోజా, తారవి,జకాత్, ఫిత్ర, సద్ ఖా ను తప్పని సరి అని అల్లా నిర్దేశించారు. ప్రతిరోజు ఐదుసార్లు నమాజ్ ఫర్జ్ అంటే దైనందిన కార్యక్రమాలకు అనుగుణంగా ప్రతిరోజు విభిన్న సమయాల్లో నమాజులు నిర్దేశితమయ్యాయి.1 ఫజర్ 2 జోహార్ 3 అసర్ 4 మాగరిబ్ 5 ఇషా నమాజ్ లు విభజించారు.రంజాన్ మాసంలో చదివే ప్రతి నమాజ్ కు70 రెట్ల అధిక పుణ్య ఫలం లభిస్తుంది.రంజాన్ మాసంగా భావించబడే రంజాన్ మాసం భక్తి, నియమాలు, దానధర్మాలు , ఆత్మశుద్ధికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ నెలలో ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు నెల వంకను చూసి ఉపవాస దీక్షలు ఆచరిస్తూ, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ అల్లాహ్ కృప కోసం ప్రార్థిస్తారు. తెల్లవారుజామున మొదలై సూర్యాస్తమయం వరకు కఠోరమైన ఉపవాసం ఉండటం ద్వారా భక్తి భావాన్ని, సహనాన్ని,స్వృత్వావాన్ని పెంపొందించుకుంటారు.

### ఉపవాస దీక్షలు (రోజా)

రంజాన్ మాసంలో ముస్లింలు రోజా ( ఉపవాసం) ఆచరిస్తారు. తెల్లవారుజామున "సహర్" అనే భోజనం చేసి ఉపవాసాన్ని ప్రారంబించి పగలంతా ఎలాంటి,అన్న,పానీయాలు తీసుకోకుండా సూర్యాస్తమయం తరువాత ఖర్జూర,ఇతర ఫలాలతో ఉపవాసం విరమిస్తారు. ఉపవాసం కేవలం ఆహారం, నీరు తీసుకోకుండా ఉండటం మాత్రమే కాకుండా చెడు అలవాట్లను దూరం చేసుకోవడం,సహనాని పెంపొందించు కోవడం, మంచి పనులు చేయడం, పేదలకు సహాయం చేయడం వంటి ఆధ్యాత్మిక నియమాలను పాటించడమే లక్ష్యంగా ఈ రంజాన్ నెల ఉంటుంది.రంజాన్ మాసం లో మనిషి జీవితంలో వచ్చే మార్పు జీవిత కాలం పాటు పాటించాలని అల్లా ఆదేశించారు.

### తరావీహ్ నమాజ్.

రాత్రి ఇషా నమాజ్ తర్వాత మసీదుల్లో ప్రత్యేకంగా తరావీహ్ నమాజ్ రంజాన్ మాసంలో నిర్వహించబడుతుంది. ఈ నమాజ్ లో ఖురాన్ ను పటిస్తారు. ఇందులో 30 పారాలను ( విభాగాలను) లను 27 రాత్రి ల్లో తరవీ నమాజ్ చదువుతూ ఖురాన్ పటనం పూర్తి చేస్తారు. ఈ ప్రత్యేకత తరావి నమాజ్ లో 20 రకాత్ లు ఆచరిస్తారు. ఈ నమాజ్ సమయంలో ఖురాన్ పవిత్ర గ్రంథాన్ని పూర్తిగా పాటించడం జరుగుతుంది. భక్తులు పెద్ద సంఖ్యలో మసీదులకు చేరుకుని అల్లాహ్ ను ప్రార్థిస్తూ ఉంటారు.

### జకాత్ – దానధర్మం

రంజాన్ మాసంలో అత్యంత ప్రాముఖ్యత పొందిన అంశాలలో ఒకటి జకాత్. ఇది ఇస్లాం మతంలోని ఐదు స్థంబాలలో ఒకటి. ఆర్థికంగా సామర్థ్యం గా ఉన్న ముస్లింలు తమ సంపాదనలో పావు భాగాన్ని (2.5 శాతం) పేదలకు, అవసరమైన వారికి దానం చేయాలి. దీని ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుంది . పేదలకు సహాయం అందుతుంది,ఫిత్రా రంజాన్ నెల ముగిసే సమయానికి ఫిత్రా అనే దానం చేయడం ముస్లింలకు విధిగా ఉంటుంది. ఈ ఫిత్రాను పేదలకు ఇవ్వడం ద్వారా వారు కూడా ఈద్ పండుగను ఆనందంగా జరుపుకునే అవకాశం కలుగుతుంది. ఫిత్రా సాధారణంగా ధాన్యం లేదా డబ్బు రూపంలో ఇవ్వబడుతుంది.

### ఆధ్యాత్మికతకు ప్రతీక

రంజాన్ మాసం కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాదు; అది క్షమాభిక్ష, దానధర్మాలు, సహనం, పరస్పర సహకారం వంటి విలువలను గుర్తు చేసే పవిత్ర కాలం. ఈ నెలలో ముస్లింలు ఎక్కువగా ప్రార్థనలు చేస్తూ, ఖురాన్ చదువుతూ, మంచి పనులు చేస్తూ తమ జీవన విధానాన్ని సరిచేసుకునే ప్రయత్నం చేస్తారు.మొత్తానికి రంజాన్ మాసం భక్తి, నియమం, దానం, సమాజ సేవలకు ప్రతీకగా నిలుస్తూ ముస్లింల ఆధ్యాత్మిక జీవితంలో ప్రత్యేక స్థానం పొందింది.

### ఆరోగ్యం.

ఆరోగ్యపరంగా కూడా నమాజ్ ను నేటి ఆధునిక యోగాతో సమానంగా వైద్య నిపుణులు వివరిస్తారు. రోజు సూర్యోదయానికి ముందు నిద్ర లేవడం స్నాన పానాధులు ముగించి శుభ్రమైన శరీరంతో నమాజ్ లు చేయడం ఎంతో మేలు చేస్తుందని పలు పరిశోధనల్లో వెల్లడైంది . దైవ సూక్తుల వినడం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు నిత్యం సూర్యోదయ మొదలు పెట్టే ఫజర్ నమాజ్ కు తినలేని ప్రాధాన్యం ఉంది.

**హత్నూర మండలం రిపోర్ట్**
**మొహమ్మద్ జావేద్**
**9676681736**

# గుమ్మడిదల పారిశ్రామికవాడలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం

- **ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం**
- **మల్లన్న జాతర్లకు అంతరాయం**

**గుమ్మడిదల, మార్చి 16 (సిరి న్యూస్):**



గుమ్మడిదల పారిశ్రామికవాడ పరిసర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకుని ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ తాపం ఎక్కువగా ఉండగా, సాయంత్రం వేళ ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై బలమైన గాలులు వీచాయి. అనంతరం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ప్రాంతమంతా చల్లబడిపోయింది. ఈ ఆకస్మిక వర్షం కారణంగా గుమ్మడిదల పారిశ్రామికవాడలోని పలు రహదారులు జలమయం అయ్యాయి. కొన్నిచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పారిశ్రామికవాడలో పని ముగించుకుని ఇళ్లకు వెళ్లే కార్మికులు వర్షం కారణంగా కొంతసేపు అక్కడే నిలిచిపోయారు. కొన్ని ప్రాంతాల్లో గాలులు బలంగా వీచడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లు, చిన్న దుకాణాలు స్వల్పంగా దెబ్బతిన్నట్లు సమాచారం.



### ఉరుములు, మెరుపులు, వనగండ్ల వర్షం

ఉరుములు, మెరుపులు, వనగండ్లతో కూడిన వర్షం కురవడంతో స్థానిక ప్రజలు కొంతసేపు భయాందోళనకు గురయ్యారు. అయితే వర్షం కురవడంతో ఎండ తాపం తగ్గి వాతావరణం చల్లబడటంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. గత కొద్ది రోజులుగా మండుతున్న ఎండల మధ్య ఈ వర్షం ప్రజలకు ఊరట కలిగించినప్పటికీ, ఒక్కసారిగా కురిసిన వర్షం వల్ల కొంత అసౌకర్యం కూడా ఏర్పడింది.

### మల్లన్న జాతరలకు అంతరాయం

ఈ ప్రాంతాల్లో జరుగుతున్న మల్లన్న జాతర్లకు ఈ వర్షం అంతరాయం కలిగించింది. జాతరకు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు ఒక్కసారిగా కురిసిన వర్షం నుంచి రక్షణ కోసం షెడ్లు, దుకాణాల వద్దకు పరుగులు తీశారు. కొన్నిచోట్ల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు గాలికి కదిలిపోవడంతో నిర్వాహకులు వాటిని సర్దుబాటు చేయాల్సి వచ్చింది. వర్షం కారణంగా కొంతసేపు జాతర కార్యక్రమాలు కూడా నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

### ముందే హెచ్చరించిన వాతావరణ శాఖ

వాతావరణ శాఖ ముందుగానే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది. వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా ఈ ప్రాంతాల్లో ఒక్కసారిగా వర్షాలు కురుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా కొన్నిచోట్ల ఇలాంటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద నిలవకుండా, బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరం లేని ప్రయాణాలు తగ్గించుకోవాలని, వర్షాల సమయంలో రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించాలని వాహనదారులకు సూచించారు.

